క్లుప్తంగా

ఉద్యోగాలకు 54 మంది ఎంపిక

సీతంపేట: స్థానిక వైటీసీలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 54 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మేళాకు 168 మంది హాజరు కాగా.. 12 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికృష్ణ చైతన్య, ఐటీఐ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, వైటీసీ మేనేజర్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

సీతంపేట: సీతంపేట ఐటీడీఏ గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం ఈఈగా కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం మర్యాదపూర్వకంగా ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్ రెడ్డిని కలిశారు. కార్యాలయంలో సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో రహదారులు, భవనాలు, తదితర నిర్మాణాల్లో నాణ్యత పాటించి, త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

డిప్యూటీ ఈఈగా రామ్మోహనరావు

సీతంపేట: ఐటీడీఏ డిప్యూటీ ఈఈగా గున్ను రామ్మోహనరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. సహచర సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కోసలిలో ఫీవర్ సర్వే

భామిని: మండలంలోని కోసలిలో బాలేరు పీహెచ్‌సీ వైద్యాధికారి కె. శివకుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. అంతకుముందు ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కాచి వడబోసిన నీటినే తాగాలని సూచించారు.

అసంక్రమిత వ్యాధుల సర్వే పరిశీలన

కొమరాడ: ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ అవసరమని జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్‌మోహన్‌రావు అన్నారు. గంగారేగువలస పంచాయతీ పరిధిలోని స్వామినాయుడువలస గ్రామాన్ని ఆయన బుధవారం సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న ఆరోగ్య సర్వే తీరుపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్‌సీడీ సర్వే నివేదికలను పరిశీలించగా గంగారేగువలస సచివాలయ పరిధిలో మొత్తం 800 ఇళ్లకు పైగా సర్వే చేయగా కొత్తగా 55 మందికి రక్తపోటు, 21 మంది సుగర్, ముగ్గురు కేన్సర్ లక్షణాలతో ఉన్నట్టు గుర్తించామన్నారు. ఆయన వెంట స్థానిక వైద్యులు అరుణ్‌కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి



మాట్లాడుతున్న రమణారావు

సీతంపేట: లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావాల రమణారావు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులతో మండల కేంద్రంలో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై జూలై 9న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నీ రద్దు చేసిందన్నారు. ఇప్పటికే దేశంలో కనీస వేతనాల చట్టం అమలు కాక కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎండీఎం కార్మికులు ఎస్.రోయిబారి, బుజ్జి, సునీత తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



సీతంపేట మండలంలోని సోమగండిలో రెండురోజుల కిందట మృతి చెందిన పసుపురెడ్డి బిబుదస్ కుటుంబాన్ని పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి బుధవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ బిడ్డిక మంజుల, ఎంపీటీసీ సభ్యుడు ఎస్.చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.కాంతారావు, నాయకులు బిడ్డిక రామరావు, గంటా సోమేషు, సవర శివ, గంటా చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు. - సీతంపేట



కీసరలో..
మండలంలోని కీసర గ్రామానికి చెందిన ఆలవిల్లి గోపీనాథ్ (80), కొప్పలాస లక్ష్మమ్మ(82) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి బాధిత కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. ఆమె వెంట సర్పంచ్ వలరౌతు పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వలరౌతు రామకృష్ణ, ఎరుకుమజ్జి పాపినాయుడు, ఆలవిల్లి వెంకటరావు ఉన్నారు. భామిని

గీతా పారాయణం..



పాలకొండ పట్టణంలోని కాశీ విశ్వేశ్వర ఆలయంలో బుధవారం గీతా పారాయణం చేపట్టారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆధ్యాత్మిక అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా సత్యసాయి ప్రతినిధి ఎన్వీ రమణ మాట్లాడుతూ.. భగవాన్ నామస్మరణ ద్వారా ముక్తి పొందగలమని తెలిపారు. ప్రతిఒక్కరూ సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తిలోనూ దైవాన్ని చూడగలిగితే సమాజం సక్రమంగా ఉంటుందని తెలిపారు. - పాలకొండ

ఎక్కడి సమస్యలు అక్కడే...



బొడ్డగూడలో పిల్లర్ల స్థాయిలో నిలిచిన భవనం

- ఏడాదిగా చేసేందేమీ లేదు
- విద్యార్థులకు సమస్యల స్వాగతం

భామిని: రెండు నెలల వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు గురువారం నుంచి తెరుచుకోనున్నాయి. ఏడాది కూటమి పాలనలో విద్యారంగానికి చేసిన మేలు ఏమీ లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు సమస్యలు స్వాగతం పలకనున్నాయి. మండలంలో 67 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రెండు విడతల్లో 40 పాఠశాలలను నాడు - నేడు కింద అభివృద్ధి చేసింది. మిగిలిన పాఠశాలల్లో సమస్యలు అలానే ఉండిపోయాయి. ప్రధానంగా ప్రముఖ రాజకీయ నాయకులుండే బురుజోల ఎంపీపీ స్కూల్ చాలా అధ్వానంగా ఉంది. శిథిలమైన రేకుల షెడ్‌లు పాములకు నిలయంగా మారాయి. విద్యార్థులు గత విద్యాసంవత్సరం అంతా ప్రాణభయంతో కాలం గడిపారు. సెలవుల్లో ఎటువంటి అభివృద్ధి చేయకపోవడంతో మళ్లీ అవే పాడుబడిన గదుల్లో తమ పిల్లలు ఎలా ఉంటారోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బొడ్డగూడలో గిరిజన ప్రభుత్వ పాఠశాల భవనం పిల్లర్ల స్థాయిలోను ఉండిపోయింది. దీంతో కమ్యూనిటీ హాల్ పక్కనున్న



బురుజోలలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం

చెట్టు కింద తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యారంగ అభివృద్ధికి ఎంతో చేస్తామని గొప్పలు చెప్పుకునే కూటమి నాయకులు ఈ ఏడాదైనా పాఠశాలలను అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు తెలియజేశాం...

మండలానికి 4,708 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్రల కిట్‌లు రాగా.. వాటిని ఆయా పాఠశాలలకు అందజేశాం. విద్యార్థుల వసతి, తదితర సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరైతే పీఎంసీ కమిటీల ద్వారా పూర్తి చేస్తాం. - ఎ.శ్రీనివాస్, ఎంఈఓ

మున్సిపల్ కార్మికుల నిరసన



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

పాలకొండ: నగర పంచాయతీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు బుధవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో నగర పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావాల రమణారావు మాట్లాడుతూ.. పనికి తగిన వేతనం అందించాలని కోరారు. పలు రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు పెరిగినా, మున్సిపల్ కార్మికులకు ఇంతవరకు వేతనాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బలివాడ సురేష్, పడాల సాయి, ఎస్. బాబూరావు, టి. వెంకట్, కాద రాము, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల సందర్శన



టీకేజమ్ము సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో ధర్మారావు

జియ్యమ్మవలస: మండలంలోని అలమండ, టీకే జమ్ము, పిటిమండ గ్రామ సచివాలయాలను ఎంపీడీవో ధర్మారావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. హాజరు పుస్తకాన్ని తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో గల వివిధ దస్త్రాలను పరిశీలించారు. వివిధ గ్రామాల్లో చేపడుతున్న సర్వే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో సిబ్బంది సమయపాలన పాటించాలని, సచివాలయానికి వచ్చిన ప్రజలతో మమేకమై ఉండాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాతావరణంలో మార్పులు రావడంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండేటట్టు తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

జగన్నాథ స్వామికి జ్యేష్ఠాభిషేకం



వీరఘట్టం: జగన్నాథస్వామికి సుగంధ ద్రవ్యాలతో శుద్ధి స్నానం చేయిస్తున్న అర్చకుడు లింగరాజ్ రథో



పాలకొండ రూరల్: జేష్ఠాభిషేకంలో భాగంగా భక్తుల పూజలు అందుకుంటున్న జగన్నాథుడు

వీరఘట్టం మందిరం వీధిలో వెలిసిన జగన్నాథస్వామికి బుధవారం జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా జ్యేష్ఠాభిషేకం (దేవ స్నానం) చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు లింగరాజ్ రాథో మాట్లాడుతూ.. దేవ స్నానం కార్యక్రమాన్నే కన్ను కడగడం అంటారని తెలిపారు. కన్ను కడగడం వల్ల స్వామి వారు అస్వస్థతకు గురై 15 రోజులు చీకటి గదిలో ఉంటారని.. అనంతరం అమావాస్య రోజు శుద్ధి స్నానం చేసిన తర్వాత రథయాత్రకు బయలుదేరుతారని చెప్పారు. జూన్ 26న నేత్రోత్సవం తర్వాత జూన్ 27న జగన్నాథ స్వామి రథయాత్ర ప్రారంభమవుతుందన్నారు. అలాగే పాలకొండలోని జగన్నాథస్వామి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు మఠం విశ్వనాథ దాసు, చక్రి, తదితరులు జగన్నాథ, బలభద్ర, సుభద్ర, సుదర్శనాలకు (చతుర్థామూర్తులు) పుణ్యజలాలతో అభిషేకాలు చేపట్టారు. ఈ నెల 27 నుంచి రథోత్సవం నిర్వహిస్తామని దేవదాయ శాఖాధికారులు తెలిపారు.

వీరఘట్టం/పాలకొండ రూరల్

బోగస్ మస్తర్లు వేస్తే చర్యలు



వేతనదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో పైడితల్లి

గరుగుబిల్లి: ఉపాధి హామీ పథకం పనుల్లో వేతనదారులకు బోగస్ మస్తర్లు వేస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో జి.పైడితల్లి సిబ్బందికి హెచ్చరించారు. మండలంలోని సంతోషపురంలోని పంచాయతీ పరిధిలో వలసబందలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు నిర్దేశించిన వేతనం గిట్టుబాటు అయ్యేలా ఉపాధి హామీ పథకం ఇంజినీరింగ్ అధికారులు ముందుగా కొలతలు ఇచ్చిన అనంతరం పనులు చేయించాలని సిబ్బందికి సూచించారు. వేతనదారులకు రోజుకు కనీసం రూ.300లు వచ్చేలా పనులు చేపట్టాలన్నారు. అలాగే ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు యాప్ ద్వారా మస్తర్లలో అటెండెన్స్ వేయాలన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయం మేలు

భామిని: ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలని పలువురు శాస్త్రవేత్తలు తెలిపారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆచార్య రంగా వ్యవసాయ విద్యాలయం, కృషి విజ్ఞాన్ కేంద్రం, రస్తాకుంటుబాయి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు మూడు బృందాలుగా ఏర్పడి భామిని, లివిరి, ఘనసరలో బుధవారం పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయం, ఎరువుల వినియోగం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో డాక్టర్ జి.అమృతవీణా, కె. విశ్వనాథరెడ్డి, ఏడీఏ శారద, డాక్టర్ ఎస్.దుర్గా, డాక్టర్ అనంత విహారి, డాక్టర్ పూర్ణబిందు, డాక్టర్ శ్రీనివాసరాజు, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ లక్ష్మణ, డాక్టర్ తేజేశ్వరరావు, ఐటీడీఏ హెచ్‌టీఓ పేడాడ జయశ్రీ, ఏఓ కె.సింహాచలం, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

గాంద్ర చెక్‌డ్యాంపై దృష్టి సారించండి

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని బాలేసు పంచాయతీ గాంద్ర గ్రామ సమీపంలో గల గాంద్ర చెక్‌డ్యాంపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించాలని గిరిజన రైతులు వేడుకుంటున్నారు. ఈ మేరకు గాంద్ర, విశ్వనాథపురం, దాదుపురం, కొత్తవలస, లోవలక్ష్మీపురం గ్రామాలకు చెందిన రైతులు గాంద్ర చెక్‌డ్యాం నుంచి వృథాగా పోతున్న నీటిని పంట కాలువల వైపు మళ్లించేందుకు బుధవారం పాడైన సిమెంట్ బస్తాలు, ఇసుక బస్తాలను అడ్డుగా పెట్టారు. ఈ సందర్భంగా రైతులు వెంకటరావు, పురుషోత్తం, గోవిందరావు తదితరులు మాట్లాడుతూ 1965లో గాంద్ర గెడ్డ వద్ద నిర్మించిన చెక్‌డ్యాంలోని ఇనుప తలుపులు తుప్పుపట్టి విరిగిపోవడంతో నీరు కింది వైపునకు వృథాగా పోతూ కాలువల వైపు నీరు మళ్లడం లేదని, ఫలితంగా ఈ ప్రాంతంలోని సుమారు 3వేల ఎకరాలకు సాగునీరు అందని పరిస్థితి నెలకొందన్నారు.

హమ్మయ్య.. స్పందించారు

- రహదారికి తాత్కాలిక మరమ్మతులు

పాలకొండ రూరల్:



నాడు అధ్వానంగా ఉన్న పద్మాపురం - మల్లివీడు రహదారి



నేడు: తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన తర్వాత రహదారి

మండలంలోని పద్మాపురం వయా మల్లివీడు గ్రామాల మధ్య రహదారి నిర్మాణం పేరిట ఉన్న రహదారులను తవ్వి వదిలేయడంతో ఆయా గ్రామాల మీదుగా రాకపోకలు ఇబ్బందులేర్పడ్డాయి. ముఖ్యంగా కల్వర్టులు తవ్వేయడంతో పాదచారులు, వాహన చోదకులు అవస్థలు పడ్డారు. దీనిపై ఇటీవల సాక్షిలో 'ఈ రహదారికి మోక్షం లేదా' శీర్షికన ప్రచురితమైన కథనానికి సర్పంచ్ రాజారావు స్పందించారు. సొంత నిధులతో రహదారి గోతుల్లో కంకర వేసి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. అధికారులతో చర్చించి త్వరలోనే శాశ్వత ప్రాతిపదికన పనులు చేయిస్తానని సర్పంచ్ తెలిపారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు

పాలకొండ రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో కిశోర బాలికలకు 12 అంశాలపై నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలు బుధవారంతో ముగిశాయి. మండలంలోని వెలగవాడ కేంద్రంలో బుధవారం నిర్వహించిన ముగింపు వేడుకల్లో జిల్లా లీగల్ ప్రొహిబిహన్ అధికారి పారిశర్ల శ్రీధర్ మాట్లాడుతూ.. కిశోర బాలికలకు విద్య, పౌష్టికాహారం, పోక్సో చట్టం, వ్యక్తిగత ఆరోగ్యం, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించామన్నారు. అనంతరం బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అంగనవాడీలు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం..



గుమ్మలక్ష్మీపురంలో సాక్షి రిపోర్టర్‌ను పరామర్శిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని పలువురు వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి బుధవారం పరామర్శించారు. తాడికొండ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు తోయక గోపాల్ కుమారుడు లక్ష్మణరావు వివాహం ఇటీవలే జరిగింది. ఈ మేరకు ఆ గ్రామానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కేదారిపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు నిమ్మక కృష్ణారావు, సోదరుడు రఘుపతిరావు కుమార్తె ప్రవళిక ఇటీవల మృతి చెందింది. వారి కుటుంబాన్ని కేదారిపురం వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే తాటీశీల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ మహిళ కార్యకర్త నిమ్మక కుమారి భర్త నూకరాజు కూడా ఇటీవల మృతి చెందగా ఆమెను కూడా తాటీశీల వెళ్లి పరామర్శించారు. అలాగే మాతృవియోగం పొందిన గుమ్మలక్ష్మీపురం సాక్షి విలేకరి జి.పెంటయ్యను కూడా గుమ్మలక్ష్మీపురం గ్రామంలోని స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆమె వెంట గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఎంపీపీలు కుంబురుక దీనమయ్య, శెట్టి పద్మావతి, జెడ్పీటీసీలు ఎం.రాధిక, గొర్లె సుజాత,వైస్ ఎంపీపీ నిమ్మక శేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు గోరిశెట్టి గిరిబాబు, నిమ్మక గోపాల్, ఎద్దు మురళి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బి.గౌరీశంకరరావు తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల అనుబంధ విభాగం అధ్యక్షుల నియామకం

గరుగుబిల్లి: వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల అనుబంధ విభాగం అధ్యక్షుల నియామకం చేపట్టారు. వీరి నియామకం పట్ల మండల కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా నియామకమైన ఆయా విభాగాల అధ్యక్షులు పార్టీ అధ్యక్షులు ఇచ్చిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రకటించారు.

విభాగం	అధ్యక్షులు
యూత్ వింగ్	మరడాన అశోక్ కుమార్
మహిళా విభాగం	కలిశెట్టి ఇందుమతి
రైతు విభాగం	అంబటి గౌరునాయుడు
బిసి సెల్	బొత్స అప్పలనాయుడు
ఎస్సీ సెల్	గుజ్జల ఈశ్వరరావు
విద్యార్థి విభాగం	తెంటు రమేష్ నాయుడు
పంచాయతీరాజ్ వింగ్	శెట్టి శ్రీనివాసరావు
ఆర్‌టీఐ వింగ్	తెర్లాపు నాని
వలంటీర్లు వింగ్	కలిశెట్టి కుమారి
వీవర్స్ వింగ్	శీరాపు పెంటయ్య
వాణిజ్య విభాగం	నారంశెట్టి జగన్‌మోహన్ రావు
వైఎస్ఆర్‌టియుసి	మార్కొండ వాసుదేవరావు
అంగన్వాడీ వింగ్	బోను భవాని
కల్చరల్ వింగ్	పాతిన పోలీసు
దివ్యాంగుల విభాగం	మద్రాపు నాగభూషణరావు
పబ్లిసిటీ వింగ్	గిడిజాల హరీష్‌కుమార్

గుమ్మలక్ష్మీపురం: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం గుమ్మలక్ష్మీపురం మండలం వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

విభాగం	అధ్యక్షులు
యూత్ వింగ్	నిమ్మక కృష్ణారావు
మహిళా విభాగం	మండంగి కళావతి
రైతు విభాగం	వూయక నీలకంఠ
బీసీ సెల్	జిన్నాన వెంకటరావు
ఎస్సీ సెల్	సామల మాధవరావు
ఎస్టీ సెల్	పత్తిక తిరుపతిరావు
మైనార్టీ సెల్	వహీద్ ఖాన్
క్రిస్టియన్ మైనార్టీ సెల్	పసుపురెడ్డి మహేష్
స్టూడెంట్ వింగ్	మండంగి అశోక్
పంచాయతీ వింగ్	మీనక కృష్ణారావు
వాలంటీర్స్ వింగ్	కద్రక గుంపస్వామి
వాణిజ్య విభాగం	కొత్తకోట కిషోర్
అంగన్వాడీ విభాగం	కిల్లక కళావతి
కల్చరల్ విభాగం	తోయక మాధవరావు
సోషల్ మీడియా విభాగం	నీచుక చిరంజీవి
పబ్లిసిటీ వింగ్	కద్రక వెంకటరావు

కురుపాం మండలం...

గుమ్మలక్ష్మీపురం(కురుపాం): వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం కురుపాం మండలం వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

విభాగం	అధ్యక్షులు
యూత్ వింగ్	ఆరిక రమేష్
మహిళా విభాగం	కొండగొర్రి సంతోష్
రైతు విభాగం	మార్కండ సంతోష్‌కుమార్
ఎసీ సెల్	పెద్దింటి నాగరాజు
ఎస్టీ సెల్	మండంగి థాట్రాజ్
మైనార్టీ సెల్	అబ్దుల్లా
క్రిస్టియన్ మైనార్టీ సెల్	ఆరిక టింకన్న
స్టూడెంట్ వింగ్	రాయిపాటి కార్తిక్
పంచాయతీరాజ్ వింగ్	ఆరిక మురళి
ఆర్‌టీఐ వింగ్	ఆరిక సుబుద్ధి
వాలంటీర్స్ వింగ్	బిడ్డిక పుష్పనాథం
వాణిజ్య విభాగం	ఆరిక సుబ్బారావు
అంగన్వాడీ విభాగం	గొడ సంతోషి
కల్చరల్ విభాగం	కుసుమూరి సాగర్
సోషల్ మీడియా వింగ్	శెట్టి నాగరాజు
దివ్యాంగుల విభాగం	కోమటిపల్లి ప్రకాష్
పబ్లిసిటీ వింగ్	వజరాపు సింహాచలం

జియ్యమ్మవలస మండలం...

జియ్యమ్మవలస రూరల్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం జియ్యమ్మవలస మండలం వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

విభాగం	అధ్యక్షులు
యూత్ వింగ్	బౌరోతు కృష్ణకాంత్
మహిళా విభాగం	అల్లు ఉష
రైతు విభాగం	తాడేల తిరుపతి
బీసీ సెల్	మరడాన జగన్నాధం నాయుడు
ఎస్సీ సెల్	మీసాల కాంతారావు
ఎస్టీ సెల్	కద్రక బలరాం
క్రిస్టియన్ మైనార్టీ సెల్	అడ్డాకుల సుబ్బారావు
స్టూడెంట్ వింగ్	పరిశర్ల పవన్ కుమార్(చిన్ని)
పంచాయతీరాజ్ వింగ్	కోడూరు భానుమూర్తి
ఆర్‌టీఐ వింగ్	యండంగి అప్పారావు
వాలంటీర్స్ వింగ్	బొబ్బిలి మోహన్‌రావు
వాణిజ్య విభాగం	మోనింగి భాస్కరరావు
అంగన్వాడీ వింగ్	మరడాన సుజాత
సోషల్ మీడియా వింగ్	బలివాడ ఉమ
దివ్యాంగుల విభాగం	అడపాక లక్ష్మణ
పబ్లిసిటీ వింగ్	కోమటపల్లి చంద్రశేఖర్